EL-Shaddai Full Gospel Church
IMMANUEL FOUNDATION (REGD.)
Ponnapuram Colony, Nandyal - 518501

# పితరుల ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి విడుదల కొరకు - చేసుకోనవలసిన ప్రార్థన - 04

**ప్రభువైన దేవా, యెహోవా! నీ ప్రియ కుమారుడును**
**మా రక్షకుడైన యేసు నామములోనే నీకు కృతజ్ఞతాస్తుతులు, స్తోత్రములు.**

ప్రభువైన దేవా, యేసయ్యా! తరతరముల నుండి వంశ-పారం-పర్యముగా
నన్నును, నా కుటుంబమును వెంబడించుచున్న రోగములనుండియు,
జబ్బులనుండియు, వ్యాధులనుండియు, మానసిక రుగ్మతల నుండియు,
చర్మవ్యాధులనుండియు, తల సంబంధిత వ్యాధులనుండియు,
BP - Sugar నుండియు, ENT వ్యాధుల నుండియు,
లంగ్స్, KIDNEY, లివర్ సంబంధిత వ్యాధులనుండియు,
గుండె సంబంధిత వ్యాధులనుండియు,
ఒబేసిటీ, ఎముకలు, నరములు, వెన్నెముక, పార్శ్వపు నొప్పి,
కండరముల సంబంధిత వ్యాధుల నుండియు,
దంత సంబంధిత వ్యాధులనుండియు,
కీళ్ల సంబంధిత వ్యాధుల నుండియు,
జీర్ణకోశ అవయముల సంబంధిత వ్యాధులనుండియు,
Meningitis, T.B, HIV,
కేశసంబంధిత వ్యాధుల నుండియు,
తల మొదలుకొని వేళ్ళగోర్లు వరకు వున్నటువంటి
ప్రతి విధమైన పితరుల
శాపరోగములన్నింటి నుండియు,
తెగుళ్ల నుండియు
నేను యేసు నామములో విడుదల పొందగోరుచున్నాను.

యేసయ్య నన్ను కరుణించండి, నన్ను క్షమించండి,
నీ రక్తంతో నన్ను శుద్ధికరించండి.
భరించలేని ఈ వ్యాధుల నుండియు, రోగముల నుండియు,
నొప్పుల నుండియు విముక్తిని ప్రసాదించండి.

యెషయా గ్రంథము 53వ అధ్యాయము 5వ వచనములో
మన యతిక్రమ క్రియలను బట్టి యేసు గాయపరచబడెను
మన దోషములను బట్టి నలుగగొట్టబడెను
మన సమాధానార్థమైన శిక్ష యేసుమీద పడెను
యేసు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.
అని సెలవిచ్చిన పరిశుద్ధాత్మ దేవా! నీకు స్తుతులు, స్తోత్రములు.

యేసయ్య! నీవు పొందిన గాయములచేత మాకు స్వస్థత కలుగుచున్నదని
మేము నమ్ముచున్నాము.
యేసయ్య! నీ పరిశుద్ధ రక్తముతో నన్ను కడిగి శుద్ధీకరించండి.
యేసయ్య! నీ గాయపడిన హస్తముతో నన్ను తాకి స్వస్థపరచండి.
తరతరాలుగా నన్నును, నా కుటుంబమును పట్టి పీడించుచున్న
పితరుల వ్యాధుల నుండియు,
రోగములన్నిటి నుండి నాకు విడుదలను ప్రసాదించండి.

యేసుదేవా! మీరు పొందిన గాయపడిన హస్తముతో
నన్ను నిలువెల్ల తాకి నన్ను స్వస్థపరచండి.
నేను అనుభవించుచున్న ప్రతి వ్యాధి నుండియు, నొప్పి నుండియు,
బాధ నుండియు, వేదననుండియు నాకు విముక్తిని దయచేయండి.
నజరేయుడైన యేసుక్రీస్తు నామములోనే ఇంత వరకు
బాధపెట్టి, కృంగదీసి, వేదనకు గురిచేసిన ప్రతివిధమైన వ్యాధుల నుండియు,
రోగముల నుండియు యేసు నామములోనే
నేను విడుదల పొందుకుంటున్నాను.

యేసు రక్తమే జయం - సిలువ రక్తమే విజయం .
యేసుక్రీస్తు సిలువ రక్తములోనే అపవాదిక్రియలకు లయం.
యేసు సిలువ శక్తిద్వారానే నాకు విజయం,
నాకు విజయం.. నాకు విజయం...

ప్రభువైన దేవా! నాకు పరిపూర్ణ ఆరోగ్యమును ఇచ్చుచున్నందులకు
నీ నామములోనే కృతజ్ఞతాస్తుతులు చెల్లించి ప్రార్థిస్తున్నాను తండ్రి. ఆమేన్.

సమకూర్పు:
దైవజనులు డా.. ఇమ్మానుయేలు సన్నిధి, ఎల్షద్దాయి.